ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

భీమడోలు: మండలంలోని పోలసానిపల్లి, భీమడోలు తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోలసానిపల్లిలో సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవీ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో 3, 4 వార్డుల్లో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. భీమడోలు రావిచెట్టు ఏరియాలో జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేసారు. భీమడోలులోని మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ ఆధ్వర్యంలో అప్పకవారి వీధి, ముప్పిరిశెట్టి వారి ఏరియాల్లో నాయకులు ఎన్నికల ప్రచారం చేసారు. వారికి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌లకు ఓట్లు వేసి గెలిపించాలని వారికి అభ్యర్థించారు. ప్రతి ఒక్కరూ మేనెల 13న నిర్వహించే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి తమ మద్దతును ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ ఆళ్తి శ్రీనివాస్, ఎంపీటీసీ ఆళ్తి గోపి, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, వార్డు సభ్యులు పాకిరం శ్రీనివాసరావు, అనంతమ్మ, బొద్దాని స్వామి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పాకిన సత్యనారాయణ, నాయకులు పున్నం గోపి, సుతాపల్లి ప్రసాద్, కోట బంగారయ్య, పీవీ లక్ష్మీనారాయణ, మంచెం నాగు, మద్దాల బుజ్జమ్మ, విల్సన్, కె.బాపిరాజు, సారిక వెంకటేశ్వరరావు, పెద్దబాబు చౌదరి, పీతల శ్రీను, మహిళలుపాల్గొన్నారు.



పోలసానిపల్లిలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



భీమడోలులో ఎన్నికల ప్రచారం చేస్తున్న తుమ్మగుంట రంగ, ఆళ్తి శ్రీనివాస్



భీమడోలులో అప్పకవారి వీధిలో ప్రచారం చేస్తున్న రావిపాటి సత్యశ్రీనివాస్, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్



దేవరగోపవరంలో ఇంటింటి ప్రచారంలో పుప్పాల కన్నబాబు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

దేవర గోపవరంలో వైఎస్సార్ సీపీ ప్రచారం

నిడమర్రు: దేవరగోపవరం సచివాలయ పరిధిలో మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు ఆధ్వర్యంలో గురువారం ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ధునుకొండ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా ఎంపీటీసీలు ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించారు. మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దిరాల బుజ్జి, తుమ్మూరి కృష్ణ, చినిమిల్లి మూర్తి, అల్లాడి అబ్బులు, కందులపాటి మహేష్, తుమ్మూరి శ్రీను, కోటిపల్లి నాగేశ్వరరావు, బలే శ్రీను, మద్దిరాల సుబ్బయ్య, జెడ్పీటీసీ కోడే కాశి, నౌడు అచ్చారావు, బలే కోటేశ్వరరావు, మద్దిరాల పండు పాల్గొన్నారు.

నేడు కొఠారు అబ్బయ్య చౌదరి నామినేషన్



దెందులూరు: దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ నెల 19న నామినేషన్ దాఖలు చేస్తారని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ తెలిపారు. గురువారం దెందులూరు ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలందరి దీవెనలతో, సంక్షేమాభివృద్ధిని కొనసాగించేందుకు, ప్రజలకు బంగారు భవితను కల్పించాలనే సంకల్పంతో 19న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొఠారు అబ్బయ్యచౌదరి నామినేషన్ వేస్తారని అన్నారు. ఉదయం 8 గంటలకు పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ అమ్మవారును దర్శించుకుని అనంతరం అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సూర్యారావుపేట, పెదవేగి, గోపన్నపాలెం, సోమవరప్పాడు, ఆశ్రం జంక్షన్, పాలగూడెం, కొవ్వలి మీదుగా దెందులూరు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కొఠారు నామినేషన్ దాఖలు చేస్తారన్నారు. నామినేషన్ కార్యక్రమాన్ని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని దెందులూరు మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు కోరారు.

ఉచిత వైద్య శిబిరం

ఉంగుటూరు: ఈనెల 20న కొత్త ఉంగుటూరులో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు ఉంగుటూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కె.శిరీష తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 1గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు డాక్టర్ తెలిపారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి



సూరప్పగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పుప్పాల కార్తీక్, వెజ్జు బాలాజీ, ఇంజేటి నీలిమ

భీమడోలు: సూరప్పగూడెంలో గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకులు మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. తొలుత గ్రామంలోని టీడీపీకి చెందిన పంతుల విష్ణు, మానికరెడ్డి గోవింద్, కనిమెర్ల వినాయక్, సింగలూరి దేవీదుర్గారామప్రసాద్ వైఎస్సార్‌సీపీలో చేరగా వారికి పార్టీ కండువా వేసి ఆయన ఆహ్వానించారు. సర్పంచ్ వెజ్జు బాలాజీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పంతుల గణేష్, నాయకులు వెంపా వెంకట్రావు, దాసరి నాగమల్లేశ్వరరావు, పంతుల రమేష్, రామిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాహితీవేత్తలను ప్రోత్సహించాలి



సాహితీవేత్త శశికళ దంపతులను సత్కరిస్తున్న పద్మినిపుర కళాపీఠం సభ్యులు

గణపవరం: మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపమైన సాహిత్యాన్ని, సాహితీవేత్తలను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని పద్మినిపుర కళాపీఠం అధ్యక్షుడు ఆర్‌వీఎస్‌రాజు అన్నారు. గురువారం గణపవరంలో పద్మినిపుర కళాపీఠం 12 వార్షిక పురస్కార ప్రదానం వర్తక సంఘ భవనంలో నిర్వహించారు. కథానికుడు వేదగిరి రాంబాబు స్మారక పురస్కారాన్ని ఆకివీడుకు చెందిన సాహితీవేత్త లంక శశికళ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కవి, రచయిత తెన్నేటి లక్ష్మీనర్సింహమూర్తి పాల్గొన్నారు.

బాలికలు చదువుపై దృష్టి సారించాలి

దెందులూరు: బాలికలు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దెందులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామశర్మ అన్నారు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా పదవ తరగతి తరువాత చదువును కొనసాగించలేక రెండేళ్ల ఇంటి వద్ద ఉన్న బాలికలు దెందులూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఇంటర్‌లో చేరి పరీక్షల్లో సత్తాచాటారని ప్రిన్సిపల్ తెలిపారు. 762, 746, 735 మార్కులు సాధించిన సీనియర్ ఇంటర్ విద్యార్థులు శ్రీరేఖ, నవ్యశ్రీ, కాంచన మొదటి మూడు స్థానాల్లో నిలవటం గర్వకారణమని ప్రిన్సిపల్ అన్నారు. గురువారం దెందులూరు జూనియర్ కళాశాలలో విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు నారాయణ, పల్లారెడ్డి, కృష్ణబాలాజీ, లోవరాజు, సాయిరామ్, లావణ్య, కళ్యాణి ఎంపీసీ, బైపీసీలో ప్రథమస్థానంలో నిలిచిన శ్రీరేఖ, నవ్యశ్రీ, కాంచన, అఖిలకు బహుమతులు అందజేశారు.

అంబేడ్కర్ ఆశయాలే స్ఫూర్తి



అంబేడ్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆర్ఎం శ్రీనివాస్, జేడీ జయప్రకాష్

ఏలూరు (టూటౌన్): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పిల్లలను తీర్చిదిద్దాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎం ఎస్.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక అమీనాపేట ఏటిగట్టు ప్రాంతంలోని సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత బాలుర వసతి గృహంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక బాధ్యతగా తమ బ్యాంకు ద్వారా గతేడాది ఈ హాస్టల్‌కు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అందించగా, ఈ ఏడాది రూ.30 వేలు విలువ చేసే వాటర్ ప్యూరీఫైర్‌ను అందిచామన్నారు. హాస్టల్ కిచెన్ రూమ్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరీఫైర్‌ను యూనియన్ బ్యాంక్ ఆర్ఎం ఎస్.శ్రీనివాస్ ప్రారంభించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ వి.జయప్రకాష్, డిప్యూటీ ఆర్ఎంలు సంతోష్, ఎస్ కిరణ్, ఏఎస్‌డబ్ల్యూఓ బి.రమేష్, హాస్టల్ వార్డెన్ సురేష్ బాబు పాల్గొన్నారు.

అన్నసమారాధన

పెదపాడు: పెదపాడు, గండిచెరువు గట్టులోని సీతారామ ఆలయంలో గురువారం భారీ అన్నసమారాధన దాతల సహకారంతో నిర్వహించారు. పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ పాల్గొని భక్తులను ఫలహారాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు రంగం సిద్ధం



డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ సుభాష్ ఆర్వో కార్యాలయానికి వందమీటర్ల దూరంలో బందోబస్తు ఏర్పాటు

ఉంగుటూరు: ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్లు పర్వానికి రంగం సిద్ధమైంది. ఈ సందరంగా నామినేషన్ల స్వీకరణ కార్యాలయానికి 100 మీటర్లు పరిధిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏలూరు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ సుబాష్ పర్యవేక్షణలో ఎస్సై మణికుమార్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. బారీగేడ్లు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకూ ఎవరినీ ఆ కార్యాలయం వైపునకు వచ్చేందుకు అనుమతి ఇవ్వరు. డీఎస్పీ శ్రీనివాసులు గురువారం భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆర్వో ఖాజావలి మాట్లాడుతూ నామినేషన్లు తీసుకోవడానికి తహసీల్దారు కార్యాలయంలో ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. మొదటి రోజు ఎవరూ నామినేషన్లు వేయలేదు. ఖాజావలి మాట్లాడుతూ 14వ తేదీ వరకు ఓటు కోసం దరకాస్తు చేసుకున్నవారికి సప్లిమెంటరీ జాబితా ఒకటి వస్తుందని తెలిపారు.

స్వచ్ఛందంగా వలంటీర్ల రాజీనామా



ముండూరులో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని కలిసి రాజీనామా పత్రాన్ని అందిస్తున్న వలంటీర్లు

పెదవేగి : గ్రామాల్లో వలంటీర్లు మూకుమ్మడిగా స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. టీడీపీ నేతలు ఇష్టానుసారంగా దుర్భాషలు ఆడడం ఇక సహించబోమని రాజీనామా చేసిన పెదవేగి మండలం ముండూరు గ్రామానికి చెందిన వలంటీర్‌లు సర్పంచ్, కార్యదర్శులను గురువారం కలిసిన వలంటీర్లు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా చేశారు. రేపటి నుంచి గ్రామాల్లోకి వెళ్లి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లి దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని మంచి విజయానికి కృషి చేస్తామని వలంటీర్లు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవిబాల మాట్లాడుతూ రాజీనామా చేసిన వలంటీర్లందరికీ తాము అండగా ఉన్నామన్నారు. జూన్ 4న మళ్లీ మన జగనన్న ప్రభుత్వం వచ్చాక అందరినీ విధుల్లోకి తీసుకుంటామని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసానిచ్చారు.

మండలపర్రులో 13 మంది వలంటీర్ల రాజీనామా

నిడమర్రు: పేద ప్రజలకు సంక్షేమం కోసం సేవ చేస్తున్న తమపై ప్రతిపక్షాల వేధింపులు భరించలేక రాజీనామా చేస్తున్నట్లు మండలపర్రు గ్రామ సచివాలయం వలంటీర్లు తెలిపారు. మండలపర్రు సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న 13 మంది వలంటీర్లు మూకుమ్మడిగా గురువారం తమ పోస్టులకు రాజీనామా చేసి సంబంధిత పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన పార్టీ శ్రేణుల తీరుపై వలంటీర్లు మండిపడ్డారు.

సర్వోదయ సమ్మేళనం స్ఫూర్తిదాయకం



గాంధేయ వాదులను సత్కరిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: సర్వమతాలు సమానమని చాటి చెప్పిన ఆనాటి సర్వోదయ సమ్మేళనం స్ఫూర్తిదాయకమని ఈ ఘటనను గుర్తు చేసుకుంటూ గురువారం నాచుగుంట రేవులో ఆనాడు నిర్మించిన సర్వోదయ స్తూపం వద్ద గాంధేయ వాదులు ప్రతిజ్ఞ చేశారు. సర్వోదయం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గాంధేయ వాదులు ఏటా స్తూపం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దివంగత చింతలపాటి వరప్రసాదుమూర్తిరాజు సర్వోదయ సమ్మేళనం నిర్వహణకు ఆనాడు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు డీఈవో కార్యక్రమం సమన్వయ కర్త ఇందుకూరి ప్రసాదరాజు అధ్యక్షతన వహించారు. జిల్లాలోని గాంధేయ వాదులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు సాగిరాజు జానికిరామరాజు, ఇమ్మని గంగాధరరావు, విధుల, తల్లాప్రగడ భీమేశ్వరరావు, రామిరెడ్డి వెంకటరెడ్డి ,ఏలేటి సురేష్ పాల్గొన్నారు.

30,240 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



గుండుగొలనులో రైతులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న డీఏవో డాక్టర్ షేక్ హబీబ్ బాషా

భీమడోలు: ఏలూరు జిల్లా వ్యాప్తంగా దాళ్వాలో ఇప్పటి వరకు 30,240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని జిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ షేక్ హబీబ్ బాషా అన్నారు. గుండుగొలనులో వరి కోతల తర్వాత తేమశాతం తగ్గించేందుకు కళ్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని గురువారం ఆయన పరిశీలించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి ధాన్యం తరలింపులోని ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భీమడోలు మండలంలోని వరి కోతలు, ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు తదితర అంశాలపై ఏవో డాక్టర్ ఎస్‌పీవీ ఉషారాణి నుంచి వివరాలు తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా 8,783 ఏకరాల్లో వరి కోతలు పూర్తి కాగా 9830 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి మిల్లులకు పంపించామని ఏవో ఎస్‌పీవీ ఉషారాణి డీఏవోకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 27,240 ఏకరాల్లో వరి కోతలు 40శాతం పూర్తి అయ్యాయన్నారు. జిల్లాలో వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. జిల్లాలోని ఆర్‌బీకేల్లో 18,32,560 గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, ప్రతి బస్తాకు మద్దతు ధరకే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. దళారులను నమ్మి మోసం పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో ప్రవీణ్, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

మూగజీవాలకు తాగునీటి వసతి కల్పించండి



దుగ్గిరాలలో పశువుల తాగునీటి తొట్టెను పరిశీలిస్తున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

పెదవేగి: తాగునీటి కోసం మూగజీవాలకు గ్రామాల్లో ఇబ్బంది పడుతున్నాయని జంతువులకు తాగునీటి వసతి కల్పించి మూగ జీవులను ఆదుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. గురువారం దుగ్గిరాల గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీచేసి పశువుల తాగునీటి వసతి తొట్టెలను పరిశీలించారు. వేసవి తాకిడి ఎక్కువగా ఉండడం, భూగర్భ జలాలు తగ్గడం, గ్రామాల్లో చెరువులు నిండుకుండడం, జనాభా పెరుగుదల, వారి అవసరాలు పెరగడం వల్ల నీటి సమస్య జటిలంగా మారిందని వాటి ప్రభావం మనుషులతో పాటు పశువులపై కూడా పడిందని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల మూగజీవులు ఇబ్బంది పడకుండా గ్రామాల్లో పశువులకు తాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి తొట్లెలను పునరుద్ధరించి జంతువుల కోసం తాగునీటి వసతి కల్పించాలన్న పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీచేశామని చెప్పారు. దుగ్గిరాలలో వేసవి ప్రణాళికల్లో భాగంగా చెత్త, ఎండుటాకులు, మురికితో నిండిన పశువుల తొట్టెలను శుభ్రపర్చి నీటితో నింపాలని సిబ్బందిని ఆదేశించారు. లైవ్ స్టాక్ రికార్డు ప్రకారం జిల్లాలో రెండు లక్షల ఆవులు, ఐదు లక్షల గేదలు, ఐదున్నర లక్షల గొర్రెలు, రెండు లక్షల మేకలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 500 పశువుల తాగునీటి తొట్టెలను రెండు రోజుల్లో పునరుద్ధరించి మూగ జీవులకు తాగునీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, డీపీఎం పులి సత్యనారాయణ ఉన్నారు.

రాజుపేట సర్పంచ్‌పై టీడీపీ వర్గీయుల దాడి

పెదపాడు: రాజుపేట సర్పంచ్ తొందురు క్రాంతి కుమార్‌పై టీడీపీ నాయకులు దాడిచేసిన ఘటన పెదపాడు మండలంలో చోటు చేసుకుంది. సర్పంచ్ క్రాంతికుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదపాడు శివారు రామచంద్రపురంలో రహదారి పక్కనే ఉన్న స్థలాన్ని సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ మట్టితో పూడ్పించారు. దీనికి సంబంధించి క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఫిల్లింగ్ శాతం నిర్ణయించేందుకు రానున్నారని తెలియడంతో సంబంధిత విషయాలను రాజశేఖర్ తరఫున చూపించేందుకు రాజుపేట సర్పంచ్ క్రాంతి కుమార్ అక్కడికి వెళ్లారు. అక్కడే ఉన్న క్రాంతికుమార్‌ను మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తా అనిల్ తన అనుచరులతో కలిసి అక్కడకు వచ్చి అంచనా వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను అడిగారు. అతని వద్ద ఉన్న అంచనా పత్రాలను దౌర్జన్యంగా లాక్కుని అంత అంచనా ఎలా వేస్తారంటూ ప్రశ్నించారు. ఈ పనికి సంబంధించి తాను వివరాలు చెప్తానని క్రాంతికుమార్ వారితో చెప్పాడు. దుర్భాషలాడుతూ అనిల్, అతని అనుచరులు క్రాంతికుమార్‌పై దాడికి దిగి కొట్టి గాయపర్చారు. గాయాలైన క్రాంతికుమార్, పెదపాడు పోలీసులుకు ఫిర్యాదు చేసారు. దీనిపై వైఎస్సార్ సీపీ నాయకులు అనిల్‌ను నిలదీయడంతో అతడు క్షమాపణ చెప్పాడు.దీంతో వైఎస్సార్ సీపీ వర్గీయులు శాంతించారు.

దెందులూరు సీహెచ్‌సీలో మహిళ మృతి

దెందులూరు: దెందులూరు కమ్యూనిటీ హెల్త్ సెంటరులో బుధవారం రాత్రి మహిళ మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి దెందులూరు ఎస్సై కే స్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామవరపుకోట గ్రామం కొండగూడెంకు చెందిన బండి సౌమ్య (23) పురిటి నొప్పులతో నిమిత్తం బుధవారం దెందులూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చింది. సాధారణ ప్రసవం కాకపోవడంతో డాక్టర్లు ఆమెకు ఆపరేషన్ చేసి బిడ్డను తీశారు. ఆపరేషన్ అనంతరం తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు సౌమ్య కాళ్లు, చేతులు వంకర పోతున్నాయని చెప్పడంతో వైద్యులు, ఏఎన్ఎం వెంటనే వెళ్లి ఆమెను పరిశీలించి చికిత్స అందించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సౌమ్య మృతి చెందింది. రక్తం తక్కువగా ఉండటం, ఆకస్మిక గుండెపోటు కారణంగా సౌమ్య మృతికి కారణమని వైద్యులు చెప్పారని ఆమె కుటుం సభ్యులు అన్నారు. డెలివరీ అనంతరం బండి సౌమ్య చనిపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, వైద్య సిబ్బందిని నిలదీసి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సమాచారం రావడంతో గురువారం తెల్లవారుజామున దెందులూరు సీహెచ్‌సీకి వచ్చి కుటుంబ సభ్యులను వారించామని ఎస్సై తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలుపుదల

పెదపాడు: పెదపాడు 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని కొక్కిరపాడు సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా 19వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజన్ తెలిపారు. ఈకారణంగా కొక్కిరపాడు, వేంపాడులో విద్యుత్ నిలిపి వేస్తామని, వినియోగదారులు గమనించి సహకరించాలని తెలిపారు.

నేటి నుంచి నగరేశ్వర స్వామి కల్యాణోత్సవం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక అగ్రహారంలోని గంగా వింధ్యవాసినీ సమేత నగరేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 19 నుంచి నిర్వహించనున్నట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు ఒక ప్రకటనలో తెలిపారు. 19న ఉదయం స్వామి వారిని, పెండ్లి కుమారుని చేస్తారని, సాయంత్రం 7 గంటలకు గణపతి పూజ, ధ్వజారోహణ ఉంటుందని పేర్కొన్నారు. 21న రాత్రి 8 గంటలకు స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

ఎంఈఓ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు



డీఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్‌టీయూ నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలోని గణపవరం మండల విద్యాశాఖాధికారి-1, నిడమర్రు మండల విద్యాశాఖాధికారి-1 ఎఫ్ఏసీగా పని చేస్తోన్న పుచ్చల శేషు దుర్వినియోగం చేసిన ప్రభుత్వ నిధులపై పూర్తి స్థాయిలో శాఖాపరమైన విచారణ చేయాలని ఎస్‌టీయూ జిల్లా నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహాంకు గురువారం వినతిపత్రం అందజేశారు. పుచ్చల శేషు 2019, 2020, 2021 సంవత్సరాల్లో ప్రభుత్వం విడుదల చేసిన ఎంఆర్‌సీ గ్రాంటులు, ఆనంద వేదిక, అమ్మఒడి, శాలసిద్ధి, స్పోర్ట్స్, సమగ్ర అభ్యసనాభివృద్ధి పథకాలకు సంబంధించిన రూ.3.80 లక్షలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. ఈ మొత్తానికి సంబంధించిన బిల్లుల వివరాలను పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం శామ్యూల్, కేఆర్ పవన్ కుమార్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పీబీవీఎస్ఎల్ నారాయణ ఉన్నారు.

ఫ్యూజ్ తొలగింపుపై వివాదం

దెందులూరు: సీతంపేటలో విద్యుత్ బిల్లు కట్టని వినియోగదారుడి ఇంటి మీటరు ఫ్యూజును తొలగించడంపై లైన్‌మెన్‌కు, వినియోగదారుడికి మధ్య వివాదం నెలకొంది. అది ముదిరి ఘర్షణకు దారితీయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. సీతంపేట గ్రామానికి చెందిన పచ్చా ప్రసాద్ గత నెలలో విద్యుత్ బిల్లు చెల్లించలేదు. దీంతో లైన్‌మెన్ గురువారం వచ్చి తన విధి నిర్వహణలో భాగంగా మీటరు వద్ద ఫ్యూజు తొలగించాడు. ఈ క్రమంలో లైన్‌మెన్‌కి, వినియోగదారు ప్రసాద్‌కి మధ్య వాగ్వివాదం జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో స్వల్ప గాయాలపాలైన ప్రసాద్ ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందాడు. దీనిపై విద్యుత్ ఏఈ స్పందిస్తూ విద్యుత్ బిల్లు చెల్లించకపోగా, విధి నిర్వహణలో ఉన్న లైన్‌మెన్‌ను ప్రసాద్ దూషించి, దౌర్జన్యం చేశాడని, దీంతో అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు.

రూ.61వేల నగదు స్వాధీనం



గణపవరంలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు, అధికారులు

గణపవరం: గణపవరంలో ఎన్నికల నిబంధనలకు మించి సొమ్ము తీసుకెళ్తున్న వ్యక్తి నుంచి రూ.61 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేల వరకూ మాత్రమే నగదును తీసుకెళ్లాలని సీఐ సుభాష్ తెలిపారు.

అధిక ఉష్ణోగ్రతలతో వడదెబ్బ ప్రమాదం

పెదవేగి : ఆరోగ్య కార్యకర్తలు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పీ) వేసవికాలంలో సంభవించే అనారోగ్య సమస్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు. పెదవేగి మండలం పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వేసవికాలంలో తరచూ సంభవించే వడదెబ్బ లక్షణాలు- తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. కార్మికులు, అధిక వేడిలో పని చేయరాదని, ద్రవ పదార్థాలైన కొబ్బరి నీరు, గ్లూకోజ్ వాటర్, మజ్జిగ, మంచినీరు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని, కాటన్ దుస్తులు, తలకు టవల్ చుట్టుకోవాలని లేదా టోపీ, కళ్లద్దాలు ధరించాలని సూచించారు. వేసవికాలంలో వైరల్ జ్వరాలు ముఖ్యంగా డెంగీ వ్యాపించే అవకాశం ఉందని, ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ పూర్ణిమ డాక్టర్ ప్రత్యూష, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు రోజ్ మేరీ, మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ రమేష్ హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్ హెచ్‌పీ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.